క్లుప్తంగా

నిత్యావసర సరుకుల పంపిణీ



పమిడిముక్కల: సమాజంలో సాటి వారికి ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ముందంజలో ఉంటుందని ఆ క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ అన్నారు. మండలంలోని గురజాడలో ఎస్సీ కాలనీ వాసులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుస్తులు, వంటసామాగ్రి కిట్‌లను పంపిణీ చేశారు. వృద్ధులు, బాలింతలు, పేదలకు కిట్‌లను అందజేశారు. జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా ఈ ఏడాది స్లోగన్‌గా ప్రకటించిన ఇవ్వటమే జీవితం స్ఫూర్తితో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నెల్లి రాంబాబు, దినవహిప్రసాద్, అబ్దుల్ హసన్ పాల్గొన్నారు.

ఆలయంలో వేలం పాట

కలిదిండి: మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా భోగేశ్వరలంకలో స్వయంభుగా కొలువై ఉన్న పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి ఆవరణలో వాహన పార్కింగ్, కొబ్బరికాయలు పోగు చేసుకునే నిమిత్తం లైసెన్స్ టెండర్ కం బహిరంగ వేలం పాటను సోమవారం నిర్వహించారు. ఈ వేలంలో వాహన పార్కింగ్ లైసెన్స్‌ను కైకలూరుకు చెందిన వేగిరెడ్డి సురేష్ రూ.1,66,000కు, కొబ్బరికాయలు సగభాగం పొగు చేసుకునే లైసెన్సును కైకలూరు చెందిన గండి కాటంరాజు రూ.38,000కు వేలంలో దక్కించుకున్నట్లు ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు చెరుకువాడ బలరామరాజు, చిట్టూరి బుజ్జి , వడుపు రామారావు, చిట్టూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయానికి భూమిపూజ



పెదమద్దాలి(పామర్రు): మండలంలోని పెద మద్దాలి శివారు కొండాయపాలెంలో జాతీయ రహదారి విస్తరణలో రోడ్డు పక్కనే ఉన్న వీరాంజనేయస్వామి ఆలయం పోయింది. ఈ నేపథ్యంలో నూతన ఆలయం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. స్థానికులు వనం-మనం ఫౌండేషన్ అధినేత పీ శ్రీనివాసరావు(పీఎస్ఆర్) ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని సుమారు రూ.1.50లక్షల ఎస్టిమేషన్‌తో పనులు చేపట్టామన్నారు. తొలుతగా భూమి పూజ చేసి నిర్మాణం పనులు ప్రారంభించామన్నారు. కొమరవోలు ఎంపీటీసీ సభ్యుడు నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రేడింగ్ వ్యవస్థపై దృష్టి పెట్టాలి

గుడివాడ టౌన్: ఎంబీఏ విద్యార్థులు ట్రేడింగ్ వ్యవస్థపై పట్టు సాధించాలని ముంబయికి చెందిన సెక్యూరిటీస్ మార్కెటింగ్ ట్రైనర్ (సెబి) రీసోర్స్ పర్సన్ వి.నరేంద్ర అన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు రోల్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ ఇన్ ఇండియా అనే అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో సెక్యూరిటీస్ మార్కెట్ దేశంలో చాలా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ట్రేడింగ్ వ్యవస్థ మీద పట్టు సాధించాలంటే స్టాక్ మార్కెట్‌లో ఉన్న మెలకువలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కేఎస్ అప్పారావు, ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలకు పోలీసుశాఖ అండ

కైకలూరు: స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు పోలీసుశాఖ ప్రజలకు అండగా నిలుస్తుందని కైకలూరు రూరల్ సర్కిల్ సీఐ బి.కృష్ణకుమార్ చెప్పారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆలపాడు గ్రామంలో ప్రశాంత ఎన్నికలకు సమష్టిగా కృషి చేసేవిధంగా ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. గ్రామంలో సిబ్బందితో కలసి పోలీసు కవాతు నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద రూరల్ ఎస్సై టి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూరల్ ఎస్సై రామకృష్ణ, సర్పంచ్ కొప్పుల కృష్ణకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు శేషావతారం, గ్రామ పెద్ద నల్లగచ్చు బాబులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గుడివాడ డివిజన్
99516 02865 (గుడివాడ)
99516 02985 (కైకలూరు)
90105 77706 (పామర్రు)
Office mail : sakshiads@gmail.com

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన

ఎమ్మెల్యే డీఎన్నార్



దేవపూడిలో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గ్రామ పరిపాలనలో పెనుమార్పులు వచ్చినట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని ప్రొద్దువాక, దేవపూడి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, దేవపూడిలో నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవపూడిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత టీడీపీ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ పని కావాలన్నా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగేవారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల అవస్థలు తొలగిపోయాయన్నారు. అనేక సంక్షేమ పథకాలు స్థానికంగానే ఎలాంటి వ్యయప్రయాసాలు లేకుండా పొందడానికి అవకాశం ఏర్పడినట్లు తెలిపారు. వందలాది ప్రభుత్వ సేవలు స్థానికంగానే లభ్యం కావడంతో ప్రజలకు ప్రభుత్వ పాలన ఎంతో చేరువైనట్లు పేర్కొన్నారు. వలంటీర్లు ఇంటింటికీ తిరిగి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం అందించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, కలిదిండి ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, దేవపూడి, ప్రొద్దువాక, కొచ్చెర్ల, వణుదుర్రు సర్పంచ్‌లు దాసరి కాశీ అన్నపూర్ణ, శింగనపల్లి రామకృష్ణ, ఆళ్ళ రాము, చిన్నం సుగుణబాబు, వైఎస్సార్ సీపీ మండలఅధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు ఈడే వెంకటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, లేళ్ళ ఆంజనేయులు, పేతు రాజా, దాసరి నానిబాబు, ఉల్లంకి నగేష్, పెద్ది వీరయ్య పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం



అన్నదానం చేస్తున్న దృశ్యం



ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవానికి తరలి వచ్చిన భక్తులు

తోట్లవల్లూరు: దేవరపల్లి కోదండ రామస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభం, భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేదపండితుడు అద్దేపల్లి ఫణిభూషణ మంగాచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు వేదమంత్రోచ్చరణలు, భక్తుల రామ నామస్మరణ మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన కనులపండువలా నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు భీమవరపు లక్ష్మి పాల్గొన్నారు.

1న మండల పరిషత్ సమావేశం

గుడివాడరూరల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వచ్చే నెల ఒకటో తేదీన ఎంపీపీ గద్దే పుష్పరాణి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్యోతి సోమవారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ముదినేపల్లి రూరల్: స్థానిక ఆర్సీఎం సహాయమాత చర్చి సభ్యుల ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని పెయ్యేరు శివారు వైఎస్సార్ కాలనీకి చెందిన 50 మందికి పునీత విన్సెంట్ డిపాల్ సొసైటీ సమకూర్చిన దుప్పట్లు ఆర్సీఎం చర్చి సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ మాతంగి మరియాకుమార్, సహాయ గురువులు విజయకుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యం, అన్నం, అక్షరంతో వ్యాపారం చేయకూడదు



విభాగాన్ని ప్రారంభిస్తున్న సద్గురు శ్రీ మధుసూదన సాయి

కూచిపూడి(మొవ్వ): ఆరోగ్యం, అన్నం, అక్షరం పై వ్యాపారం చేయకూడదని సద్గురు శ్రీ మధుసూదన సాయి సూచించారు. మొవ్వ మండలం కూచిపూడిలోని రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో సోమవారం సాయి ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను సద్గురు శ్రీ మధుసూదన సాయి ప్రారంభించారు. సద్గురు శ్రీ మధుసూదన సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, రీసెర్చ్ సంస్థ వారి సహకారంతో స్త్రీల, ప్రసూతి సేవా విభాగాలను, నియోనేటల్ ఐసీయూను ప్రారంభించారు. ఈ సేవలను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. అందుబాటులో లేని వైద్యసేవలను కర్నాటకలోని మద్దనహళీలోనిని వైద్యశాశాల్లో అందిస్తామని శ్రీ మధుసూదన సాయి వెల్లడించారు. కార్యక్రమానికి సిలికానాంధ్ర అధ్యక్షుడు కూచిబొట్ల ఆనంద్ అధ్యక్షత వహించారు. టి హనుమంతరావు, గుమ్మడి గోపాల కృష్ణ, భరత్, ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, హాస్పిటల్ సలహా మండలి సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

మండవల్లి: ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్, నోడల్ అధికారి పి.సురేష్ కోరారు. మండవల్లిలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంక్ సహకారంతో, యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో సోషల్ ఫర్ సొసైటీ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులు అందించే పొదుపు పథకాలను, రుణ, బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి దుర్గారావు, డీఆర్‌డీఏ ఏపీఎం జి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



వదర్లపాడు రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని మానసిక ప్రశాంతతను పొందాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వదర్లపాడు కోదండ రామాలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ముఖ్య అతిథులుగా సోమవారం విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ వరహాపట్నం శివారు అగ్రహారంలో రామాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వరహాపట్నం సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ఘంటసాల సురేష్, వడుపు సుబ్బారావు, సుంద్రు పాండురంగారావు, పెరుగు వెంకన్న, జి జాషువా, పళ్లెం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం

కైకలూరు: నియోజకవర్గంలో డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయం నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు రూ.5 లక్షలతో ఏర్పాటు చేయనున్న డ్రెయిన్ పనులకు సోమవారం కొబ్బరికాయ కొట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ హమీద్, నిమ్మల సాయి, వసుంధర మురళీకృష్ణ, బుర్ల సత్యనారాయణ, తోట మహేష్, తులసి పూర్ణ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వర్చువల్ శంకుస్థాపనకు హాజరైన రైల్వే అధికారులు, తదితరులు

గుడివాడ టౌన్: అమృత్ భారత్ స్టేషన్‌ల పునరాభివృద్ధికి సోమవారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 554 అమృత్ భారత్ స్టేషన్‌లు ఈరోజు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ లోని 5 ప్లాట్ ఫారమ్స్ అభివృద్ధి, ఎక్సలేటర్ల ఏర్పాటు, డూమ్‌ల ఏర్పాటుకు రూ. 26.78 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నేడు దేశ రైల్వే చరిత్రలోనే ఇది గొప్పరోజన్నారు. 554 స్టేషన్ల పునరాభివృద్ధి, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్‌లు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన రోజన్నారు. కార్యక్రమంలో విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్ మెంటల్ అండ్ హౌస్ కీపింగ్ మేనేజర్ ఎం.కిషోర్, స్టేషన్ మేనేజర్ రమేష్‌బాబు, సీసీఐ భగవాన్ నాయక్, తహసీల్దార్ రామాంజనేయులు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, బీజేపీ నాయకులు గుత్తికొండ శ్రీరాజబాబు, రామినేని వెంకటకృష్ణ పాల్గొన్నారు.

శ్మశాన ఆక్రమణల తొలగింపు

గుడివాడ టౌన్: స్థానిక రైలుపేటలోని క్రైస్తవ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయడాన్ని మున్సిపల్ అధికారులు సోమవారం అడ్డుకున్నారు. సుమారు 200 సంవత్సరాలు పైబడి ఇక్కడ క్రైస్తవులు ఈ స్థలాన్ని సమాధులకు వినియోగిస్తున్నారని ఇటీవల కొందరు అక్కడ ఖాళీస్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించగా స్థానిక గుడ్‌మెన్ పేటకు చెందిన క్రైస్తవులు ఆందోళన చేపట్టారు. గుడివాడ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించక పోవడంతో తిరిగి గుడ్‌మెన్‌పేట వాసులు సోమవారం ఆందోళన చేపట్టారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే ఆక్రమణలు తొలగించి స్థలాన్ని చదును చేశారు.

చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న పోలీస్ అధికారులు

గుడివాడ టౌన్: స్వచ్ఛంద సేవా సంస్థలు చిన్నారుల పట్ల చూయిస్తున్న శ్రద్ధ అభినందనీయం అని వన్ టౌన్, టూ టౌన్ సీఐలు కె.ఇంద్ర శ్రీనివాస్, ఎం. నాగదుర్గారావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో స్థానిక గుడ్‌మెన్ పేటకు చెందిన లవ్ అండ్ కంపెషన్ మినిస్ట్రీస్, వైఆర్‌జీ కేర్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న 25 మంది చిన్నారులకు 16 రకాల బలవర్ధకమైన ఆహార వస్తువులు గల కిట్లను పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు. ఇవి చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఎంతో దోహదపడతాయని, సేవా సంస్థలు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కృష్ణదొర, ఎస్ఐ గౌతమ్‌కుమార్, టీఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సత్యసాయి, వేశపోగు విజయ్‌బాబు, స్నేహ, బి. కోటయ్య, ఎన్. ఏసురత్నం, యోహాను పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు నాణ్యమైన సేవలు అందించండి



కైకలూరు: ఆక్వా రైతులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలు పొందాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు. నర్సాయిపాలెం గ్రామంలో శివశక్తి ఆక్సిజన్ సిలిండర్స్ ప్లాంటును ఆయన సోమవారం ప్రారంభించారు. ఆక్సిజన్ సిలిండర్లను ఆక్వా రైతులకు చేపపిల్లల రవాణాలో, అదేవిధంగా ప్రజలకు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కొల్లేరు ప్రాంతంలో ఆక్సిజన్ ప్లాంటు అందుబాటులో ఉండటం అభినందనీయమని ఎమ్మెల్సీ చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ప్లాంటు నిర్వాహకులు గుంటూరు మురళీ మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ఆధ్యాత్మికత చింతనను అలవర్చుకోవాలి

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్



గంగానమ్మ జాతరలో అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: ఆధ్యాత్మిక చింతనను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని అప్పుడే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామంలో గంగానమ్మ జాతర మహోత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగానమ్మ ఘటం కుండ, పోతురాజు గడలను గ్రామంలో మేళ తాళాలతో ఊరేగించారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంటి వద్దకు వచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే పూజాధికాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని విశేష పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతి ఏటా ఇటువంటి జాతర మహోత్సవాలను నిర్వహించాలన్నారు. అప్పుడే ప్రజలలో ఐకమత్యంతో పాటు సోదర భావం పెంపొందుతోందన్నారు. వచ్చేనెల 3వ తేదీవరకు ఈ జాతర జరుగుతుందన్నారు. ఈ వారం రోజులు అమ్మవారిని గ్రామంలో ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులందరూ పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి బీసీ నాయకుడు సూరవరపు కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మోరా వెంకటరెడ్డి, కూసం పెద వెంకటరెడ్డి, కూసం సుబ్బారెడ్డి, బొంతు శశిధర్‌రెడ్డి, ఆరుమళ్ల శివారెడ్డి, గంగానమ్మ అమ్మవారి ఆలయకమిటీ స భ్యులు బొమ్మారెడ్డి రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎన్.బాల సుబ్రమణ్యేశ్వరరెడ్డి, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



దేవరపల్లిలో భక్తాంజనేయస్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: ఈ నెల 29న పామర్రులో జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను వైఎస్సార్ సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ విషయమై మండలంలోని దేవరపల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి నివాసంలో సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న విద్యాదీవెనకు సంబంధించి నిధుల విడుదల చేసేందుకు ఈ నెల 29న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పామర్రు విచ్చేస్తున్నారని, ఉదయం 9 గంటలకు జరిగే సభకు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని సూచించారు. పామర్రు సభను ప్రతిష్టాత్మకంగా జరిపేందుకు నేతలు కృషి చేయాలన్నారు.

భక్తాంజనేయస్వామికి పూజలు

దేవరపల్లి కోదండ రామాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన భక్తాంజనేయస్వామిని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోమవారం రాత్రి దర్శించుకుని పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, నాయకులు మర్రెడ్డి శేషిరెడ్డి, కిలారం రామకృష్ణ, ఈడ్పుగంటి రూబెన్, గాదె సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



వైఎస్సార్ విగ్రహావిష్కరణ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: పార్టీలకతీతంగా ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని దాకరం, పెయ్యేరు, పేరూరు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాదయాత్ర పేరుతో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి హారతులిచ్చి స్వాగతం పలికి తమ మద్దతు తెలియజేశారు.

వైఎస్సార్ విగ్రహావిష్కరణ

పెయ్యేరు శివారు వైఎస్సార్ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు. తొలుత దాకరం శివారు నాయుడు చెరువు, పేరురు శివారు తేరగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, పెయ్యేరు సర్పంచ్ అల్లు సుశీల, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, నిమ్మగడ్డ భిక్షాలు, జాస్తీ బాబు రాజేంద్రప్రసాద్, సోమా సత్యనారాయణ, కొల్లి నాని, శీలం రామకృష్ణ పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



పెద్దింట్లమ్మ జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతరను ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మార్చి 11 నుంచి 24వ తేదీ వరకు జరుగు పెద్దింట్లమ్మ జాతర(తీర్థం), గోకర్ణపురంలో మార్చి 9న జరిగే గోకర్ణేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాల పోస్టర్లను ఆయా నివాసాల వద్ద ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సోమవారం ఆవిష్కరించారు. పెద్దింట్లమ్మ దేవస్థాన ఆలయ ఉప ప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాన్ని ప్రజాప్రతినిధులకు అందించారు. ఆలయ ఈఓ కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ జాతర ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెద్దింట్లమ్మ జాతరలో అతికీలక ఘట్టమైన జలదుర్గాగోకర్ణేశ్వరుని కల్యాణం మార్చి 21న జరుగుతుందన్నారు. మార్చి 24న అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా శివరాత్రి సందర్భంగా గోకర్ణపురంలో మార్చి 9న తెప్పోత్సవం చేస్తామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు దూలం వీర ఫణి శ్యామ్‌కుమార్, గోకర్ణేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ చింతల సాయిబాబు, పెద్దింట్లమ్మ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు బలే సారంగధర, ఊడిమూడి సుబ్బరాజు, బలే సుబ్బరాజు, మద్దాల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

Indian Bank ఇండియన్ బ్యాంక్
మొవ్వ శాఖ
డి.నెం.2-34, పెద ముత్తేవి రోడ్డు, మొవ్వ
కృష్ణాజిల్లా, పిన్ - 521135.

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో పఠించు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ది.30-03-2024న ... ఇండియన్ బ్యాంక్, మొవ్వ శాఖ, మొవ్వ కు బకాయి మొత్తం ది.26-02-2024 నాటికి రూ.45,73,472/- ...

ఆస్తి యొక్క పూర్తి వివరణ :	రిజర్వు ధర	ధరావత్తు	ఈ - వేలము తేది మరియు సమయం	తెలిసిన ఎన్‌కంబ్రెన్స్
కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, మొవ్వ గ్రామం, ఆర్.ఎస్.నెం. 710/3 లోని 271.00 చ.గజాల స్థల విస్తీర్ణంలో డోర్ నెం. 1-15/1తో గల ... ఆస్తి. హద్దులు : ఉత్తరం : ..., దక్షిణం : ... గోవిందమ్మ గారి స్థలం, తూర్పు : ... గోవిందమ్మ గారి ఇంటి స్థలం, పడమర : ... సుబ్బారావు గారి స్థలం. ఆస్తి ఐడి నెం.: IDIB590109060	రూ. 27,16,000/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,72,000/- (అక్షరాల రెండు లక్షల డెబ్బై రెండు వేల రూపాయలు మాత్రమే)	30-03-2024 ... రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు)	లేదు

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎండి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేదీ మరియు సమయం : ది.28.03.2024 & సాయంత్రం గం.5 :00 నిముల
... MSTC LTD. ... (www.mstcecommerce.com/auction/home/ibapi) ... MSTC ... 033-23400020/23400021/23400022 ... MSTC LTD. ... ibapiop@mstcecommerce.com ... ibapifin@mstcecommerce.com ... https://ibapi.in ... '18001025026' ... '011-41106131' ... https://ibapi.in ... www.mstcecommerce.com ... 9912238826/9624056499.
ప్రదేశం : మొవ్వ, తేది : 28-02-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్